వనమహోత్సవాన్ని లక్ష్యం మేరకు పూర్తిచేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 12: వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు ఇప్పటివరకు 34శాతం మాత్రమే మొక్కలు నాటామన్నారు. ప్రజాపాలన కౌంటర్లను అధికారులు తనిఖీ చేస్తూ, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జెడ్పీ సీఈవో రాఘవేంద్ర రావు, జిల్లా వైద్యాధికారి కృష్ణ, డీఆర్‌డీవో నర్సింహులు, రవిందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

- యాంకి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మక్తల్, జూలై 12: ప్రతి ఉపాధ్యాయుడు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. నర్వ మండలం యాంకిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఉదయం మక్తల్ ఎమ్మెల్యే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల లో ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు ఉన్నారా లేదా తనదృష్టికి తేవాలని సూచించారు. 2024-25 విద్యాసంవత్సరం ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. విద్యార్థులు చిన్న వయసులోనే ఇష్టంతో కష్టపడి చదివినట్లయితే జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

పోలేపల్లిసెజ్‌ను సందర్శించిన శిక్షణ ఐఏఎస్‌లు

సెజ్‌ను సందర్శించిన శిక్షణ ఐఏఎస్ అధికారులు

జడ్చర్లటౌన్, జూలై 12: ఐఏఎస్ ట్రైనింగ్‌లో భాగంగా ఏడుగురు ట్రెయినీ ఐఏఎస్ అధికారులు జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్‌ను సందర్శించారు. ఐఏఎస్ ట్రైనింగ్ పొందుతున్న ఉమాహారతి, అజ్మీర సాకేత్‌కుమార్, గార్మియా నౌరులా, అభిగ్యాన్ మాల్యా, అజయ్‌యాదవ్, శ్రీశాంత్, మనోజ్ శుక్రవారం జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి సెజ్‌లోని హెటిరో ఫార్మా కంపెనీని సందర్శించి, కార్యకలాపాలు, ఉత్పత్తుల తయారీ గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎంపీడీవో ప్రసాద్ ట్రెయినీ ఐఏఎస్ అధికారులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో టీఎస్ఐఐసీ మేనేజర్ శ్రీనివాస్, జీఎండీహెచ్‌సీ జనరల్ మేనేజర్ బాబురావు, జిల్లా ట్రైనింగ్ మేనేజర్ హన్మంతు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

మాట్లాడుతున్న బాల్‌రాం

నారాయణపేట, జూలై 12: అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం నిర్వక్ష్య వైఖరిని ఖండిస్తున్నామని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బాల్‌రాం, జిల్లా కార్యదర్శి మంజుల అన్నారు. అంగన్‌వాడీలకు మెరుగైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద చేపడుతున్న రిలే దీక్షలు 7వ రోజు శుక్రవారం కొనసాగాయి. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే 15న తెలంగాణ వ్యాప్తంగా 119 మంది ఎమ్మెల్యేల ఇంటి ముందు ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో మక్తల్ అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జమున, యశోధ, అనురాధ, లలిత, శివపార్వతి, తారమ్మ, అనిత పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

నారాయణపేట టౌన్, జూలై 12: విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పవన్ పాల్గొన్నారు.

15న పీయూలో జాతీయ సెమినార్

పాలమూరు,జూలై12 : పాలమూరు విశ్వవిద్యాలయం బిజినెస్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 15న జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు పీయూ పీజీ వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మేనేజ్‌మెంట్ ప్రోగ్రాంరీసెర్చ్ మెతడాలజీ ప్రాజెక్ట్ గైడెన్స్ అనే అంశంపై ఒకరోజు జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

14న థిక్కార పుస్తకావిష్కరణ

పాలమూరు, జూలై 12: ఆధునిక సామాజికవేత్త, సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే గురించి 156మంది కవులు రాసిన కవితా సంకలనం ధిక్కార పుస్తకాన్ని ఈనెల 14న ఆవిష్కరించనున్నట్లు పాలమూరు సాహితీ అధ్యక్షుడు భీంపల్లి శ్రీకాంత్ తెలిపారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TU08UE-0542	MARUTI DZIRE TOUR DIESEL-P	2016
2	TS06UB-0951	MAHINDRA 575 DI	2016

పై వాహనాలు తేది :16-07-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No.1-5-41, 2nd Floor, Opp: Susrutha Peoples Hospital, Newtown, Mahabubnagar - 509001.
Cell No. 9849981330

గంజాయితో యువతను కాపాడుకుందాం

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూలై 12: గంజాయి నుంచి యువతను కాపాడుకుందామని ఎస్పీ జానకి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జిల్లాలోని కళాశాలలకు మత్తు పదార్థాల నియంత్రణ కోసం అవగాహన సదస్సును పోలీసు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఎస్పీతో పాటు జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి విజయ్‌భాస్కర్ రెడ్డితో కలిసి సంయుక్తంగా నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా వలన భవిష్యత్‌లో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారినపడి ఎంతోమంది యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. యువత అక్రమ మార్గంలో గంజాయి రవాణాకు పాల్పడుతున్నారని, ఇలాంటి యువతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి కాలేజీలో యాంటీ డ్రగ్ కమిటీలను నియమించాలన్నారు. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను గతంలో విక్రయాలు, రవాణాకు పాల్పడిన నేరస్తులతో పాటు మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరించడంతో వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలన్నారు. భవిష్యత్‌లో మహబూబ్‌నగర్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మారుద్దామని ఎస్పీ అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అమ్మకాల సమాచారాన్ని ఇవ్వాలనుకునే వారు జిల్లా పోలీసు కంట్రోల్ రూం నెంబర్ 8712659360కి సమాచారం ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ జి.వి రమణారెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఇన్‌స్ట్రక్టర్, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

దామరగిద్దలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

దామరగిద్ద, జూలై 12: మండల కేంద్రంలో తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీల్లో బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎంఆర్సీ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బాలరాజు, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా బాధ్యుడు అంబరీశ్, బాలమురళి, గీత, నవ్యశ్రీ తదితరులు ఉన్నారు.

ఊట్కూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

ఊట్కూర్, జూలై 12: బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని తపస్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దజట్రం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం అనంతరం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు విద్యా శాఖ చర్యలకు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. 14ఏండ్లుగా ఒకేచోట పని చేస్తున్న పాఠశాలల నుంచి రిలీవ్ కాలేదన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- అదనపు కలెక్టర్ శైలేంద్రప్రతాప్

బస్వాయిపల్లిలో మొక్కలు నాటుతున్న అదనపు కలెక్టర్

దేవరకద్ర, జూలై 12 : మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి అదనపు కలెక్టర్ శైలేంద్ర ప్రతాప్ అన్నారు. శుక్రవారం మండలంలోని బస్వాయిపల్లిలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పీహెచ్‌సీని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు ఉన్నారు.

గండీడ్‌లో..

గండీడ్, జూలై 12: వన మహోత్సవాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ప్రత్యేక అధికారి పాండు, ఎంపీడీఓ దేవన్న అన్నారు. వెన్నాచేడ్ ఎస్సీ హాస్టల్‌లో డ్రై డే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఖలీమ్, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, అశోక్, పాల్గొన్నారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహ్మదాబాద్, జూలై 12: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ప్రత్యేక అధికారి పాండు, ఎంపీడీవో దేవన్న తెలిపారు. శుక్రవారం నంచర్ల ఆనంద నిలయం హాస్టల్, మంగంపేట్‌లో మొక్కల పంపిణీ చేశారు. కార్యక్రమంలో అశోక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, జూలై 12: ప్రతిఒక్కరూ ఇంటిముందు మొక్కలు నాటి, సంరక్షించాలని మున్సిపల్ 8వవార్డు కౌన్సిలర్ ప్రసన్న అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ ప్రతి ఇంటింటా మొక్కలను అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బలరాంరెడ్డి, పాల్గొన్నారు.

పాఠశాలలో వనమహోత్సవం

నారాయణపేటరూరల్, జూలై 12: పేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీపీవో సుధాకర్‌రెడ్డి హాజరై మొక్కలు నాటారు.

మొక్కలు నాటి పర్యావరణ కాపాడండి

జడ్చర్లటౌన్, జూలై12: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కమిషనర్ రాజయ్య పిలుపునిచ్చారు. జడ్చర్ల లోని పలు వార్డుల్లో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. 9, 25వ వార్డులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బూరెడ్డిపల్లిచౌరస్తాను పరిశీలించిన డీఎస్పీ

బూరెడ్డిపల్లి చౌరస్తాలో పరిశీలిస్తున్న డీఎస్పీ సుదర్శన్, సీఐలు

జడ్చర్లటౌన్, జూలై12: మున్సిపాలిటి పరిధిలోని బూరెడ్డిపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై చౌరస్తాను శుక్రవారం రోడ్ సేఫ్టీ విభాగం డీఎస్పీ సుదర్శన్ పరిశీలించారు. రెండ్రోజుల కిందట రోడ్డుప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన ఘటనలో బూరెడ్డిపల్లి గ్రామస్తులు కొద్దిసేపు రాస్తారోకో చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రమాదకరంగా ఉన్న బూరెడ్డిపల్లి చౌరస్తాలో తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఎస్పీ ఆదేశాలనుసారంగా శుక్రవారం రోడ్డు భద్రత విభాగం డీఎస్పీ సందర్శించారు. రోడ్డుప్రమాదాలకు కారణాలను గురించి పరిశీలించారు. డీఎస్పీ వెంట జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ ఉన్నారు.

బెనిఫిట్స్ ఇవ్వకుంటే ప్రజాభవన్ ముట్టడిస్తాం

జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టిన అంగన్‌వాడీలు

మహబూబ్‌నగర్, జూలై 12: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి అంగన్‌వాడీలకు మొండి చేయి చూపడానికి ప్రయత్నిస్తున్నాయని, తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోతే ప్రజాభవన్ ముట్టడిస్తామని సీపీఎం నల్లవెల్లి కురుమూర్తి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏడో రోజు నిరాహార దీక్షలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, కురుమూర్తి మాట్లాడారు. కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంగన్‌వాడీలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సత్యమ్మ, బాలమణి, పుష్పమ్మ, సీఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్ ఉన్నారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

- ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పాలమూరు,జూలై12: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల్లో రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. గండీడ్, మహ్మదాబాద్ మండలాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో, జూలపల్లి అటవీ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తాసీల్దార్ తిరుపతయ్య, డీటీ శేఖర్,ఆర్ఐ యాదయ్య,సెక్షన్ అధికారి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మిడ్జిల్, జూలై 12: దుందుబీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున గ్రామ శివారులోని దుందుబీ వాగునుంచి రాత్రి సమయంలో ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమాచారం మేరకు దాడులు నిర్వహించారు.

ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలి

పాలమూరు, జూలై 12 : మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్జీటీ నుంచి ఎస్ఏ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ ఇవ్వాలని శుక్రవారం సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు.

భూములను పరిశీలించిన అదనపు కలెక్టర్

ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

దేవరకద్ర, జూలై 12 : నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ భూములను జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు పరిశీలించారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని బల్సుపల్లిలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించారు. నియోజకవర్గ కేంద్రానికి 100పడకల దవాఖాన భవన నిర్మాణంతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కావడంతో వాటికి నూతన భవనాలు నిర్మాణం చేసేందుకు మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలంతో పాటు బల్సుపల్లిలో సర్వేనెంబర్90 లో 40ఎకరాలు ఉండటంతో స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

బస్సులు పునరుద్ధరించాలని ధర్నా

నారాయణపేటరూరల్, జూలై 12: పేట మండలంలోని కోటకొండ, అభంగాపూర్, బండగొండ, తిర్మలాపూర్, భూనీడ్ గ్రామాలకు నిలిపివేసిన ఆర్టీసీ బస్సులను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ నిత్యం జిల్లా కేంద్రానికి వచ్చే వందలాది మంది విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి

ధన్వాడ, జూలై 12: మండలంలోని మంత్రోనిపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుల లేక పాఠశాల తరచూ మూతపడుతుందని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని గున్ముక్ల మాజీ ఎంపీటీసీ సుధీర్‌కుమార్, మాజీ సర్పంచ్ శాంతమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సమావేశంలో మాట్లాడుతూ ఇక్కడ పని చేసే ఉపాధ్యాయుడు పదోన్నతిపై వెళ్లారని, కొత్త వారిని కేటాయించినా వారు విధుల్లో చేరలేదన్నారు. ఈ విషయంలో కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు.

డిగ్రీ 5, 6వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

పాలమూరు, జూలై 12: పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ 5వ, 6వ సెమిస్టర్ రెగ్యులర్/బ్యాక్‌లాగ్ 2024 పరీక్షల ఫలితాలు శుక్రవారం పీయూ రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజ్‌కుమార్ విడుదల చేశారు. ఫలితాల్లో 6వ సెమిస్టర్ పరీక్షలలో 13,757 మంది విద్యార్థులకు 8,330మంది ఉత్తీర్ణులు కాగా 5,410మంది ఫెయిల్ అయ్యారు. 5వ సెమిస్టర్ పరీక్షకు 2,217మంది విద్యార్థులు హాజరుకాగా 1,229 మంది ఉత్తీర్ణులయ్యారు. 976మంది ఫెయిల్ అయ్యారు. పరీక్షల పునర్మూల్యాంకనం కోసం ఈనెల 24వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య నాగభూషణం, ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాల పరిశీలన

జడ్చర్లటౌన్, జూలై12: మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో శుక్రవారం మున్సిపల్ సిబ్బంది ప్రత్యేకంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ లతతో కలిసి కమిషనర్ రాజయ్య పరిశీలించారు.

మాదిగ జనసభకు తరలిరండి

జడ్చర్లటౌన్, జూలై12: కల్వకుర్తి పట్టణంలో ఈనెల 28న మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాదిగ జనసభకు పెద్ద ఎత్తున మాదిగలు తరలిరావాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి కోరారు. శుక్రవారం జడ్చర్లలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బి.సురేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

భూత్పూర్, జూలై 12 : వర్షాకాలంలో వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ కోరారు. శుక్రవారం ఫ్లైడే డ్రైడేలో డ్రైనేజీలను పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు రైతుభరోసా ఇవ్వాలి

నారాయణపేట, జూలై 12: పంటలు పండించే ప్రతి ఎకరాకు రైతుభరోసా ఇవ్వాలని బీకేఎస్ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, లింగప్ప, శ్రీను అన్నారు. శుక్రవారం బీకేఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఏవో నర్సింగరావుకు వినతి పత్రం అందజేశారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ధన్వాడ, జూలై 12 : ప్రతివ్యక్తి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్ అన్నారు. శుక్రవారం న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని గున్ముక్ల, కంసాన్‌పల్లి, ఎంనోనిపల్లి గ్రామాల్లో చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఆర్ఐ మల్లేశ్, కార్యదర్శులు లక్ష్మీ, బాలస్వామి, ఏఈవో సైమన్ పాల్గొన్నారు.

అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, జూలై 12: అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద వాహనదారులకు, విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన
దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: 23 జులై 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	జడ్చర్ల TG	xxxxxxxxxx5244	చిటోజి ప్రవళిక	53618.07	04 మే 24	15	14.3
2	జడ్చర్ల TG	xxxxxxxxxxx1751	మహమ్మద్ ముక్తార్	40833.23	07 జూన్ 24	12.8	12.5
3	వనపర్తి TG	xxxxxxxxxx7889	గుబ్బ శ్రీనివాసులు	219323	07 జూన్ 24	53.7	52.33
4	వనపర్తి TG	xxxxxxxxxx9816	లవడ్యా లక్ష్మణ్	177466	07 జూన్ 24	46.9	40.22
5	గద్వాల MHB TG	xxxxxxxxxxx9174	సంతోష్ కుమార్ తెలుగు	75077	28 ఫిబ్రవరి 24	20	18.5

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండర్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండర్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావల